## ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారి పట్ల కఠినంగా ఉండాలి

రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలి

పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపుతప్పుతుంది

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో


# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 29 | జనవరి | 2025 | పేజీలు : 22






## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల బృందం

జిల్లా అభివృద్ధిపై సీఎం తో చర్చించిన ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యేల వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జిల్లాతో పాటు వరంగల్ నగర అభివృద్ధికి స్పష్టమైన హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు

2 లో

### వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు

# వడివడిగా అడుగులు

రాష్ట్ర దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో రూ 1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

వరంగల్ ప్రతినిధి, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ, అటవీ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ, కమ్యూనిటీ హల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగర




మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు కావేటి కవిత, ముహమ్మద్ ఫుర్ఖాన్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ

మిగతా 2లో..



2 లో

## కోటి దాటిన కొత్తకొండ జాతర ఆదాయం

మొత్తం ఆదాయం రూ.1,10,36,563

గతేడాది కంటే రూ.15,97,058

బ్రహ్మోత్సవాలతో భారీగా సమకూరిన ఆదాయం

ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు






## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల బృందం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా అభివృద్ధి పై మంగళవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు , కేఆర్ నాగరాజు , రాంచంద్రు నాయక్ , మామిడాల యశస్విని రెడ్డి, పీసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్యలు కలిసి జిల్లా అభివృద్ధి పై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వేగవంతం చేసి వీలైనంత తొందరలో హాస్పిటల్ ను ప్రారంభించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుక రావాలని విజ్ఞప్తి చేశారు. రాంపూర్ మడికొండ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, త్రాగునీరు కలుషితం అవుతుందని విపరీతమైన పొగ ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్కడినుండి తరలించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరానికి మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి డి పి ఆర్ తయారుచేసి త్వరితగతిన పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ తొందరగా తయారుచేసి పనులు ప్రారంభించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే జనవరి 31 సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అడిగిన వెంటనే వరంగల్ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయితి ని మున్సిపాలిటీగా ప్రకటించినందుకు అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

## కోటి దాటిన కొత్తకొండ జాతర ఆదాయం



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి హుండీ ఆదాయం మంగళవారం లెక్కించిన ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. హుండీ ఆదాయం రూ.36,27,222 నగదు, 8 గ్రాముల మిశ్రమ బంగారం, 1 కిలో 900 గ్రాముల మిశ్రమ వెండి, 44 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు చెప్పారు. జనవరి మాసంలో జరిగిన వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో వచ్చిన ఆదాయంగా తెలిపారు. హుండీ లెక్కింపు, దేవాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో జరిగిందన్నారు. జాతరలో టిక్కెట్ల ద్వారా రూ.30,71,341, వేలంపాట ద్వారా రూ.43,38,000, హుండీ ఆదాయం రూ.36,27,222 మొత్తం కలిపి రూ.1,10,36,563 బ్రహ్మోత్సవాల్లో వచ్చినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని కొత్తకొండ యూనియన్ బ్యాంకులో జమ చేసినట్లు చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈ యేడు రూ.15,97,058 ఎక్కువ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. లెక్కింపులో అర్చకులు రాజయ్య , రాంబాబు, వినయ్ శర్మ, ఆలయ సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అనూష, రాజు, రాజేందర్ సరస్వతి సేవా సమితి సభ్యులు, గోమాత సేవాసమితి సభ్యులు, వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు

# వడివడిగా అడుగులు

మొదటి పేజీ తరువాయి..

సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈ ఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ ,డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హారికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం లోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ



కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.అనంతరం శాఖ రాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలను పరిశీలించి నాల కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.





## ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారి పట్ల కఠినంగా ఉండాలి

హనుమకొండ సూర్యప్రతినిధి, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కటినంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం నెల వారి సమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్ష సమావేశాన్ని సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు , ఏఎస్పీ ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్ ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించ గలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పని చేయాలని తెలిపారు. నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని మహిళలకు సంబందించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే



స్పందించాలని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి ఉంటుందని, మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా ఉండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని తెలిపారు. పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని, ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, ఏఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం పరిశీలన



## కోట గుళ్ళు లో గణపురం, రేగొండ మెడికల్ ఆఫీసర్ల పూజలు



గణపురం జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో మంగళవారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, రేగొండ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమ బిందు లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.



## జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ అర్బన్, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని కళ్లెం రోడ్డు నందు గల వృద్ధాశ్రమాన్ని  మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్౽ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వయోధికుల సంక్షేమం, వారికి అందిస్తున్న సేవలు, ఆశ్రమ నిర్వహణ, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేసి, ఆరా తీశారు.అలాగే ఆశ్రమంలోని వంట





గది, స్టోర్ రూం, భోజనశాలను పర్యవేక్షించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆశ్రమంలోని వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది, ఆశ్రమంలో అందిస్తున్న సౌకర్యాలు, భోజనం, తదితర వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు.వృద్ధులకు అందించే సేవల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా వారిలో మానసిక ఆందోళన దూరమవుతుందని సూచించారు.  పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, ఎఫ్ఆర్ఓ రాజు, ఆరోగ్య శాఖ పీఓ భాస్కర్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య బ్యాంకులకు దీటుగా వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్

### మాదారం పిఏసిఎస్ అధ్యక్షులు, ఓడిసిఎంఎస్ డైరెక్టర్ నల్లెల్ల లింగమూర్తి

### కర్షక్ మిత్ర లోన్స్ ను అందచేసిన నల్లెల్ల

పరకాల, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య ,  వాణిజ్య బ్యాంక్ లకు దీటుగా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అని మాదారం పిఏసిఎస్ అధ్యక్షులు,



ఓడిసిఎంఎస్ డైరెక్టర్ నల్లెల్ల లింగమూర్తి అన్నారు. మంగళవారం పరకాల జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ లో నల్లెల్ల లింగమూర్తి అధ్యక్షతన వెల్లంపల్లి గ్రామానికి చెందిన అబ్బాడి మంజుల కు 7 లక్షలు, రామక్రి ష్టాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల నీలమ్మ కు కర్షక మిత్త ద్వారా 10 లక్షల లోన్ అందచేశారు. ఈ సందర్భంగా నల్లెల్ల లింగమూర్తి మాట్లాడు తూ ఇటీవల నూతనముగా ప్రవేశ పెట్టిన సహకార మిత్ర .2 డిపాజిట్ స్కీం 555 రోజులకు 8.55 శాతం వడ్డీ చెల్లించే స్కీమ్ మంగళవారం 6 లక్షల డిపాజిట్ సేకరించినట్లు చెప్పారు. వరంగల్ జిల్లా సహకర కేంద్ర బ్యాంక్ లో అన్ని రకాల రుణాలను తక్కువ వ్యవధిలో తక్కువ వడ్డికి అం దిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పట్టా పాసు పుస్తకము తనాఖ ఉంచుకొని వ్యవసాయదారులకు అన్ని రకాల రుణాలు క్రాప్ , వెహికిల్ లోన్, టూ వీలర్ లోన్ , ట్రాక్టర్, జేజిబి మొదలైన వాటికి లోన్స్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఏ బ్యాంక్ ఇవ్వని విధముగా డిపాజిట్ల పై అత్యధిక వడ్డి ఇస్తున్న ఏకైక బ్యాంక్ అని తెలిపారు. నూతనముగా ప్రవేశ పెట్టిన సహకార మిత్ర 2 స్కీం డిపాజిట్ల పై 8.55 శాతము వడ్డి చెల్లిస్తుందని పేర్కొన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవింగ్ అకౌంట్స్, కరెంట్ అకౌంట్లు , యుపిఐ, నెట్ బ్యాంకింగ్



సేవలను అందించడం జరుగుతుందన్నారు. రుణ గ్రహితలు తీసుకున్న రుణాలను కిస్తీల ప్రకారము గా క్రమ తప్పకుండా బ్యాంకు వారికి చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలన్నారు. సమావేశంలో వరంగల్ డిసిసి బ్యాంక్ నోడల్ అధికారి , ఏజిఎం స్రవంతి , బ్యాంక్ మేనేజర్ శ్వేత , ఫీల్ ఆఫీసర్ విక్రమ్, బ్యాంక్ సిబ్బంది, పిఏసిఎస్ మాదారం సిఈఓ రాజేందర్ , రైతులు పాల్గొన్నారు.



# ఒక్కో బొగ్గులారికి రూ.150 చెల్లించాలి

**ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు**

**లారీలను అడ్డుకున్న బొగ్గు టార్పాలిన్**

**లెవెలింగ్ హమాలీ కార్మిక సంఘం**

**సమస్య పరిష్కరించాలని డిమాండ్**



గణపురం రూరల్ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: తమ సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని తాము శ్రమదోపిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బొగ్గు టార్పాలిన్ లెవెలింగ్ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బొగ్గుల రి లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి ఓసి 1 ఓసి టు గనుల్లో ప్రతి లారీకి రూ. 150 చెల్లిస్తున్నారని ఓసి త్రీ లో మాత్రం కేవలం 100 రూపాయలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను సింగరేణి అప్పగించి కూలీలుగా మారాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ తమకు అండగా నిలవాల్సిన సింగరేణి అధికారులు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థకు భూములు ఇవ్వడం వల్లే మాకు ఈ పరిస్థితి ఏర్పడిందని కనీసం మా సమస్యలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. సమీపంలోని రెండు ఓసి గనుల్లో ఒక్కో లారీకి 150 చెల్లిస్తున్నా ఓసి త్రీ లో మాత్రం మా పట్ల పూర్తి వివక్ష చూపిస్తున్నారని అన్నారు. తాము పనిచేసే చోట కనీస వసతులు కూడా లేవని కూర్చునేందుకు సరైన స్థలం లేదని షెడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చిన అధికారులు స్పందించడం లేదని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చెవు రాజు మోహన్ రెడ్డి పి రాజయ్య సిహెచ్ రాజయ్య సిహెచ్ కుమార్ కే ఐలయ్య కటుకూరి సమ్మిరెడ్డి బి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయం 45 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం తరలింపు ఆలోచన విరమించుకోవాలి

**బీజేపీ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి**



ఏటూరునాగారం. జనవరి 28.మేజర్ న్యూస్ సూర్య : నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఏటూరునాగారం పోలీసు స్టేషన్ వద్ద నున్న స్వయంభు హనుమాన్ ఆలయం మరియు 45 అడుగుల నిర్మాణ హనుమాన్ విగ్రహ తరలింపు ప్రక్రియను నేషనల్ హైవే అథారిటీ అధికారులు విరమించుకోవాలని అని ఏటూరునాగారం మండల ప్రజల మనోభావాలు దెబ్బతీయకుండా ప్రత్యామ్నాయ మార్గాల మిద ఆలోచన చెయ్యాలి అని ఏటూరునాగారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వినుకోల్లు చక్రవర్తి డిమాండ్ చేశారు.ఈ విషయం పై హిందు సంఘాల ప్రతినిధులతో చర్చించి కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ని కలవనున్నట్టుగా తెలియజేశారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలి

**పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలి**

**మీ-సేవా ద్వారా వచ్చిన కుల, జనన, ఆదాయ ధ్రువపత్రాలను త్వరగా జారీ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



దేవరుప్పుల, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య; పదిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, అకౌంటెంట్ హరిత, స్వీపర్ మమత హాజరు విషయంలో కొంత అసంతృప్తితో ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలలో ఎక్కువ రోజులు సెలవు పెట్టకూడదని, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కాని వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ బడికి హాజరు కావాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు సైతం నిత్యం పాఠశాలకు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు.అలాగే వంట సరుకులను నిల్వ చేసే గదిలోని ధాన్యం బస్తాల తూకాన్ని పరిశీలించారు. పప్పులు, వంట నూనె, కూరగాయలు, ఆకుకూరలు, కోడిగుడ్లు, వేరుశనగలు, రవ్వ, తదితర వాటన్నిటి నాణ్యతను క్షుణ్ణంగా పర్యవేక్షించి, ఆహార ప్యాకెట్ ల గడువు తేదీని సరిచూసుకోవాలని సిబ్బందికి



సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ప్రతి సబ్జెక్టులోని వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచారు.గత సంవత్సరం పదిలో వంద శాతం ఫలితాలు వచ్చాయని, ఈ ఏడు కూడా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వచ్చే పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి ఒక్కరూ 10/10 జీపీఏ తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఇటీవల జరిగిన విద్యార్థుల ఎఫ్ఏ-3 మార్కుల గురించి ఆరా తీశారు. వంద శాతం పాఠ్య ప్రణాళిక తో ఫిబ్రవరి 4 నుంచి సబ్జెక్టుల వారీగా జరగబోయే మాక్ టెస్ట్ లో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఏ తరగతి చదువుతున్నారు, ఏ ఊరు.. ఉదయం అల్పాహారం ఎలా ఉంటుంది ,సంధ్యా సమయంలో చిరు తిను బండారాలు ఏమైనా ఇస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం అదే మండల పరిధిలో గల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో రికార్డు రూంను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీసి, వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా మీ-సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, కుల, ఆదాయ, జనన ధ్రువపత్రాలను త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఆర్ఐ రాజు, సంబంధిత సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలి



**-గ్రామపంచాయతీలు, మున్సిపాలి టీలు గ్రంథాలయ పన్ను చెల్లించాలి**

**-అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లాలోని గ్రంథాలయాలను విజ్ఞానవంతమైన సమాజం కోసం, గ్రంథాలయ పాఠకులకు, పుస్తక ప్రియులకు ఉపయో గకరంగా జిల్లాలోని గ్రంథాలయాల ను అభివృద్ధి చేయాలని, అదేవిధంగా జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీ, మరియు మున్సిపాలిటీలు ఎప్పటికప్పుడు గ్రంథాలయ పన్ను చెల్లించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉంచాలి అన్నారు.

2024- 25 ఆర్థిక సంవత్సరం ఖర్చు చేసిన నిధుల వివరాలు, 2025 -26 బడ్జెట్ అంచనాలు ఆమోదం కోసం పంపేందుకు అధికారుల తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జె,హరిప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి ఎ,రవీందర్ రెడ్డి ,జిల్లా పౌరసంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, రుద్రారపు వీరేందర్ పాల్గొన్నారు.

# జూలలోని వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలి

## అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్ ,జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: జూలలోని వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పిలుపునిచ్చారు. హన్మకొండ





కాకతీయ జూలాజికల్ పార్క్ లోని నీల్గాయ్, సాంబార్ డీర్, చౌసింగా, అడవి దున్నలను ఒక్కోటి చొప్పున మంత్రి కొండా సురేఖ మంగళవారం దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కాకతీయ జూ పార్క్ అసిస్టెంట్ క్యురేటర్ మయూరి హన్మకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసానికి వచ్చి వన్యప్రాణల దత్తత ప్రక్రియను పూర్తి చేశారు. సంవత్సర కాలానికి ఒక్కో వన్యప్రాణికి ఆహారం, సంరక్షణ కోసం రూ. 50 వేల చొప్పున మొత్తం నాలుగు వన్యప్రాణులకు కలిపి రూ. 2 లక్షలను మంత్రి సురేఖ ఆన్లైన్ లో చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ జూలలోని వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి పక్షి ప్రేమికులు, జంతు ప్రేమికులు



ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తులు, సంస్థలు, సంఘాలు వారి వారి సామర్థ్యాన్ని బట్టి చిన్న చిన్న పక్షులు, తాబేళ్ళ మొదలు పులుల వరకు మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం చొప్పున దత్తత తీసుకుని వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టవచ్చిన మంత్రి సురేఖ తెలిపారు. జంతు ప్రేమికులు అటవీ అధికారులను సంప్రదించి వన్యప్రాణుల దత్తతకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించి, వారి వారి ఇష్టానుసారం జంతువులను దత్తత తీసుకునే వెసులు బాటును అటవీశాఖ కల్పిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన్యప్రాణుల దత్తత కోసం చేసిన చెల్లింపులకు ఆదాయ పన్ను మినహాయింపు, ఇతర ప్రయోజనాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అటవీ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

# వసతి గృహాల ఆకస్మిక తనిఖీ



కురవి జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య):విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ నేరడ చిన్న గూడూరు, కేజీబీవీ నేరడ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ

## అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ఉత్తమమైన ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కేవలం ఉత్తీర్ణత వరకే కాకుండా ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలు వంటగది, ఆహార పదార్థాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించినారు. పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తీసుకోవలసిన కోర్సుల గురించి క్యారియర్ గైడెన్స్ ని అందజేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కోరారు.ప్రభుత్వం వసతి గృహాల్లో అమలు చేస్తున్న మెనూ చాట్ ప్రకారం ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, మంచి పోషకాహారం అందించాలనిఅన్నారు. నేరడ గ్రామం కురవి మండలం, చిన్నగూడురు మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలిక వసతి గృహం పరిసరాలను, చిన్నగుడురు మండల కేంద్ర హైస్కూల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పదవతరగతి విద్యార్థుల రోజువారి గ్రాండ్ టెస్టుల ఉత్తీర్ణతను పరిశీలించారు. ఉత్తీర్ణత శాతం ఇంకా పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, పదవ తరగతి విద్యార్థులకు ఉద యం



సాయంత్రంస్పెషల్క్లాసులునిర్వహించాలన్నారు.కార్యక్రమంలో కలెక్టర్ వెంట పగిడిపల్లి లలిత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.







## కంటైనర్ ఆరోగ్య ఉపకేంద్రం స్థల పరిశీలన



కన్నాయిగూడెం,జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య ): జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశానుసారం మంగళవారం రోజున కన్నాయిగూడెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఐలాపూర్ గ్రామాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అభినవ్, మాజీ సర్పంచ్ లతో కంటైనర్ ఉపకేంద్రం కొరకు స్థలాన్ని పరిశీలించినారు. తర్వాత రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ జాతర కు మెడికల్ క్యాంప్ ఏర్పాటు కూడా పరిశీలించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నాయిగూడెం పరిధిలోగల కొండాయి, చిన్నబోయినపల్లి లలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లను పరిశీలించినారు. ఆరోగ్యం మందిలలోని గదులను పరిశీలించి, మందుల నిల్వలను ఆరోగ్య సేవలకు వచ్చే రోగుల ఓపి వివరాలను, రిజిస్టర్ లను పరిశీలించినారు . వైద్య సిబ్బందితో, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, 100% లక్ష్యాలను సాధించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆరోగ్య కార్యక్రమాల పట్ల గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్,డాక్టర్. ప్రణీత్, డాక్టర్ అన్మిష ,,సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ సెక్రెటరీ నర్సింహులుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము

### మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్



స్టేషన్ ఘనపూర్, జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య): అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ నర్సింహులుపై అలాగే సిబ్బంది, కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల కొరత ఉన్నప్పటికి మార్కెట్ ఉద్యోగులు రైతుల శ్రేయస్సు కొరకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మార్కెట్ లో ధరలు రోజు ఒకే తీరుగా ఉండయని వస్తువు కొనుగోలు దారుల వేలంపాటను బట్టి ప్రతి రోజు హెచ్చు తగ్గులు ఉంటాయన్నారు.అంత మాత్రాన కొంత మంది దుండగులు రైతుల వేషంలో మార్కెట్ కు వెళ్లి కార్యదర్శిపై,సిబ్బందిపై దాడి చేయడం అమానుషమన్నారు.ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పై అధికారులు వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తామునిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మార్కెట్ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని కావున రైతు సోదరులు వారి పూర్తి సహాయ సహకారాలు తమకు అందించాలని భాస్కర్ కోరారు.

# మంత్రి కొండా సురేఖ ఆత్మీయ పరామర్శ





వరంగల్ టౌన్, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: కుటుంబ సభ్యురాలును కోల్పోయి నిరాశ, నిస్పృహలో ఉన్న కుటుంబానికి నేనున్నాంటూ మంత్రి కొండా సురేఖ అభయమిచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేట మాజీ కార్పొరేటర్ సారయ్య సతీమణి విమలాదేవి మరణించగా మంత్రి కొండా సురేఖ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని,ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని మంత్రి సురేఖ వారికి సూచించారు.



# యోగాతోనే శారీరక మానసిక ఉల్లాసం

### ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి

### తాడిచర్ల ఓసిపిలో యోగ శిక్షణ శిబిరం ప్రారంభం

మల్హార్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : యోగాతోనే శారీరక మానసిక ఉల్లాసం సాధ్యం అవుతుందని ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని తాడిచర్ల ఏఎమ్మార్ ఓసిపి బ్లాక్ 1 లో కార్మికులకు మానసిక, బావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సాహించే లక్ష్యంతో మూడు రోజుల యోగ శిక్షణ శిబిరాన్ని ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, హార్ట్ ఫుల్ నెస్ టి వెంకటరమణ టీచర్ హైదరాబాద్ వారి వాలంటీర్ల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో యోగ, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగాతో శారీరక మానసిక ఉల్లాసంతో పాటు శ్రేయస్సును మెరుగుపరచే సమగ్ర అభ్యాసం అని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఎమ్మార్ సంస్థ చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆరోగ్యకరమైన ఈ ధ్యాన శిబిరాన్ని అనుభవజ్ఞులైన బోదకులు నిర్వహిస్తారని వివిధ యోగ భంగిమలు శ్వాస పద్ధతులు, ధ్యాన అభ్యాసాల ద్వారా మార్గనిర్దేశం చేస్తారని ప్రాజెక్టు హెడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ వైస్ ప్రెసిడెంట్ టి శ్రీధర్, సీనియర్ జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, డిజిఎం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.










# రైతులకు ఎరువులకొరత రాకుండా చూసుకోవాలి

### జిల్లా వ్యవసాయధికారి రామారావు నాయక్

స్టేషన్ ఘనపూర్,జనవరి28,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల అమ్మకాన్ని జనగామ జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో ఎరువుల విక్రయం నిర్విరామంగా కొనసాగాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.అదేవిధంగా ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.రోజువారి స్టాక్ పట్టిక అలాగే అమ్మకాలను స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి , ఏడీఏ వసంత సుగుణ,మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, జిల్లా వ్యవసాయ టెక్నికల్ అధికారిని నిర్మల, డీసీసీ బ్యాంక్ మేనేజర్ మహబూబీ,సీఈవో మగ్దుమ్ అలి, డైరెక్టర్లు సొసైటీ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# మాలలు ఏకం కావాలి



వెంకటాపురం నూగూరు జనవరి 28 సూర్య మేజర్ న్యూస్ : మాలలను ఏకతాటిపైకి తీసుకొచ్చే ఉద్యమంలో ముందుండాలనేదే తన ఆలోచన అని మాల మహానాడు జాతీయ కన్వీనర్ తోటమల్ల రమణ మూర్తి అన్నారు. సమావేశంలో మాట్లాడుతూవర్గీకరణపై పార్లమెంట్లో బిల్లు పెడితే మెజారిటీ రాదని భావించి, సుప్రీంకోర్టుకు వెళ్లారన్నారు. వర్గీకరణను అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. సమాజంలో మాలలకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని, మనల్ని తక్కువ అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. దురుద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణ చేపడుతున్నారని ఇకపై మాలలు ముసుగులు వేసుకొని కూర్చుంటే నడవదని, అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. శుక్రవారం వెంకటాపురం మండలంలోని స్థానిక ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ నందు సన్మాన సభను ఏర్పాటు చేశారు జాతీయ మాల మహానాడు కన్వీనర్ గా ఎన్నికైనందుకుమాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సాలువ కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో మంచాల భూషణం, కాలువ సుందర్ రావు, సాధన పల్లి శ్రీను, గుండమల్ల కిరణ్, లక్కుమల్ల మోహన్, సంకే ఆదినారాయణ, గణపతి, గద్దల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

### కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

### సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 28 మేజర్ న్యూస్: సైబర్ నేరాల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వారికి అవగాహన కల్పించాలని కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని పెట్రోలింగ్, బ్లూ కోలట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అదుపుచేస్తూ, సత్వరమే స్పందించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని ఎస్పి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.





## మామునూర్ ఏయిర్ ఫోర్ట్ పై కలెక్టర్ సమీక్ష

వరంగల్ ప్రతినిధి , జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మమునూర్ ఎయిర్పోర్ట్ పై మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గుంటూరు పల్లె రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ వలన జిల్లా ఎంతో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా వరంగల్ పారిశ్రామిక జిల్లాగా ఎదుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా గుంటూరు పల్లె రైతులు మాట్లాడుతూ రోడ్డు కనెక్టివిటీ కావలసిందిగా కోరగా అట్టి విషయంపై ఆర్ అండ్ బి ఈ ఇ జితేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులైన ఖీలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వరావు ను పరిశీలించవలసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి సంబంధిత అధికారులు గుంటూరు పల్లె రైతులు పాల్గొన్నారు.



# పనులలో వేగం పెంచాలి



### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

తాడ్వాయి, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతర సమీపిస్తున్నందున పనులలో వేగం పెంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం తాడ్వాయి మండలం చింతల్ ఎక్స్ రోడ్, కన్నెపల్లి, మేడారంలలో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కన్నెపల్లిలోని





సారలమ్మ దేవాలయ పరిధిలో అన్ని పనులు, చింతల్ ఎక్స్ రోడ్ వద్ద పార్కింగ్ స్థలాలు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, డ్రెస్ చేంజింగ్ రూమ్స్, శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ పరిధిలో విఐపి, వీవీఐపి పార్కింగ్ తదితర పనులలో వేగం పెంచి ఫిబ్రవరి 3వ తారీకు లోపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహంలో బల్దియా కమిషనర్ రాత్రి బస

వరంగల్ టౌన్, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్పట్టణంలోని ఉర్స్ గుట్ట వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను రాత్రి వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, ఉప కమిషనర్ ప్రసన్నారాణి తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు.సాయంత్రం హాస్టల్కు చేరుకున్న కమిషనర్ విద్యార్థులతో మమేకమై వారికి అందిస్తున్న ఆహారం,



హాజరు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి దినచర్యపై ఆరా తీశారు. హాస్టల్ ప్రాంగణాన్ని, వంటశాలను స్టోర్ రూం, కూరగాయలు భద్రపరిచే గదిని, సిసి



కెమెరాల నిర్వహణను స్వయంగా కమిషనర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు. మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని, తాజా కూరగాయలు,ఆకుకూరలు అందించేలని కాంట్రాక్టర్ కు సూచించాలని కమిషనర్ తెలిపారు. పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.



హాస్టల్ నిర్వహణపై విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న కాస్మెటిక్స్ ఛార్జీలు, తదితర వస్తువులు అందాయా అని ఆరా తీశారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థినులతో కలసి కమిషనర్ రాత్రి బస చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు చేసిన యోగ ఆసనాలను కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వార్డెన్లు ప్రియ, వరలక్ష్మి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండ మండలంలో ఎక్సైజ్ దాడులు

### 20 లీటర్ల గుడుంబా స్వాధీనం



గీసుగొండ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ, మనుగొండ, ఎలుకుర్తి గ్రామాల్లో దాడులు నిర్వహించి మనుగొండ కు చెందిన మదాసి చిన్న ఐలయ్య,గుర్రం దేవి,ఎంబడి మల్లమ్మ,సిద్దె భాగ్యమ్మ లను అరెస్ట్ చేసి వారివద్ద నుండి (20) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పీ. తాతాజీ తెలిపారు.ఈ దాడులలో ఎస్.ఐ జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి,రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ క్రైం పై బాలాజీ ఇంటిగ్రేటెడ్

### టీచింగ్ స్కూల్లో అవగాహన సదస్సు




ములుగు రూరల్, జనవరి 28 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో ఎస్సై బి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్,డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో రాబోయే దుష్ప్రభావాలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మొబైల్ యాఫ్ లతో అసంబంధిత లింకులు ఓపెన్ చేయవద్దని తెలియపరుచారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ కు బానిస కావడం వలన కేంద్రీయ నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని తెలియపరిచారు. ఈ రెండు అంశాలపై ఏదైనా సందేహాలు, సలహాలు విద్యార్థిని, విద్యార్థుల వద్ద ఉన్నట్లయితే పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులకు లేదా పోలీస్ హెల్ప్ లైన్లకు సమాచారాన్ని అందించలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కొలగాని రజనీకాంత్, అధ్యాపక బృందం సుకృత, శిరీష, రంజిత్ రెడ్డి. సురేశ్, రతన్ సింగ్ పోలీస్ సిబ్బంది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# మా భూములు కబ్జా చేస్తుండ్రు



### పద్మశాలి బీసీ కాలనీలో కబ్జాలపై పోలీసులకు, ఎమ్మార్వో కు కాలనీవాసులు కంప్లైంట్

### కబ్జాదారుల బెదిరింపులతో బతకలేమంటు మొర

### మా జాగల్లో ఇండ్లు కట్టుకుంటే డబ్బులు వసూలు చేస్తుండ్రు

### వారి ఆగడాలు ఇక తట్టుకోలేము

### మాకు ప్రాణం భయం ఉంది

### న్యాయం చేయకుంటే నిరాహారదీక్షకు దిగుతాం



కమలాపూర్ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని నిరుపేద పద్మశాలి కులస్తులు రోడ్డెక్కారు. పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇండ్లు నిర్మించుకుంటే ఎస్సీ కులానికి చెందిన కొందరు భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీసీ కాలనీ కుటుంబాలంతా కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దండు కట్టాయి. మంగళవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్లో, రెవెన్యూ కార్యాలయంలో సదురు బాధితులపై కంప్లైంట్ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. బీసీ కాలనీ లో 122 మందికి 1987లో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తే కమలాపూర్ కు చెందిన కొంతమంది ఎస్సీ కులస్తులు కాలనీ వాసులను కొద్ది సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇండ్లు కట్టుకుంటుంటే మాకు చెందిన భూమి అంటూ ఇంటి నిర్మాణాలు ఆపుతూ ఇబ్బందులకు గురి చేయడంతో పాటు, డబ్బులు డిమాండ్ చేయడంతో కొద్ది సంవత్సరాలుగా అప్పులు చేసి మరి డబ్బులు చెల్లించామని, మహిళలని చూడకుండా దురుసుగా మాట్లాడడంతో పాటు పద్మశాలి కులస్తులను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అతని ఆగడాలు భరించలేక ఇవాళ మీకు ఫిర్యాదు చేస్తున్నామని, అతని వేధింపులతో ఇక మేము బతకలేమని, మాకు ప్రాణభయం ఉందని వెంటనే పూర్తిస్థాయి విచారణ జరిపించి అతని బాధల నుండి మమ్మల్ని విముక్తి చేయాలని, కబ్జా చేసిన భూములను కాపాడాలని బీసీ కాలనీ కుటుంబాలు ఆఫీసర్లను వేడుకున్నాయి. మాకు న్యాయం చేయకుంటే ఇంటిల్లిపాదితో కలిసి నిరాహార దీక్షకు పూనుకుంటామని మాకు న్యాయం చేయాలని బీసీ కాలనీ వాసులంతా ఆఫీసర్లను కోరుతున్నారు.

# గూడ్స్ వాహనంలో కూలీలు ప్రయాణించ వద్దు



చిట్యాల, జనవరి28 మేజరీ న్యూస్: వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు గూడ్స్ వాహనాలలో ప్రయాణించ వద్దని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పలు గ్రామాలలో రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ కూలీలు గూడ్స్ వాహనాలు పరిమితిని మించి వెళ్లడం గమనించి గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణహాని, గాయాలులైన ఘటనను వివరించారు. రైతు కూలీలు ప్యాసింజర్ వాహనాలలో ప్రయాణించాలని, గూడ్స్ వాహనాలలో ప్రయాణించకూడదని చెప్పారు. గూడ్స్ వాహనాల యాజమాన్యులు పరిమితిని మించి రైతు కూలీల ఎక్కించుకోవడం వలన వాహనం అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతాయన్నారు. గూడ్స్ వాహనాలు ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వర్తించదని, రైతు కూలీలు వారి మైనర్ పిల్లలకి ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని అలా చేస్తే వాహనం ఇచ్చిన యజమానిపై కేసులు అవుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్ సందీప్, సురేష్, నాగరాజు, ఉమెన్ కానిస్టేబుల్ శ్రావణి పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



## రోడ్డు నియమ నిబంధనలను పాటించాలి

## ప్రతి వాహనానికి అనుమతి పత్రాలు ఉండాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని

గణపురం రూరల్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య:ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని ప్రతి వాహనానికి అనుమతి పత్రాలు ఉండెలా చూసుకోవాలనిజిల్లా రవాణా శాఖ అధికారి సంధాని అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం- 2025 లో భాగంగా తెలంగాణ జెన్ కో, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ చెల్పూర్ లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్ , నెగ్లిజెంట్ అండ్ ర్యాష్ డ్రైవింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పష్టంచేశారు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీవింగ్ ఇన్చార్జ్ రఘుపతి , అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ లాల్ , శ్రీనివాస్ , కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

స్టేషన్ ఘనపూర్, జనవరి28,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ , చాగల్లు, శివుని పల్లి గ్రామాలను కలుపుకొని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీగా మారిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చింత కుంట్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ కమిషనర్ నిమ్మ కృష్ణారెడ్డిని కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో ఘనంగా సన్మానించారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఏర్పాటుకు ఎనలేని కృషిచేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మున్సిపాలిటీకార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి ఆనందంతో డాన్సులు చేశారు. జై కాంగ్రెస్ జైసీఎం రేవంత్ రెడ్డి,జై ఎంపీ కడియం కవిత,జై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియోషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,జిల్లా కార్యదర్శి



చింత ఎల్లయ్య,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,మారపాక వసంత్,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,మునిగెల రాజు,గుర్రం రాజు,జిల్లా నాయకులు తోట సత్యం, అంబటి కిషన్ రాజు,కొలిపాక సతీష్,గట్టు రమేష్,మాదిరెడ్డి రాఘవరెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,నక్క పాపయ్య,కొంతం శ్రీనివాస్,తాటికొండ వినయ్ కుమార్(సన్నీ),బాస్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు అరవింద్ రెడ్డి



టేకుమట్ల జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య తండ్రి బండారి రాజయ్య వారం రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి నాయకుడు కాసర్ల అరవింద రెడ్డి బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు మృతుని ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల మృతికి గల కారణాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దని, మనోధర్యం కల్పించి, భరోసా కల్పించారు. మృతుని కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేశెట్టి సునీల్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు బిజెపి పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న అపోలో వైద్యులచే గుండెవ్యాధి నిర్ధారణ పరీక్షలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు

ములుగురూరల్, జనవరి 28 ( మేజర్ న్యూస్ సూర్య) : ఆర్ బిఎస్ కె ఆద్వర్యంలో ఈ నెల 30న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో హైదరాబాద్ అపోలో వైద్యనిపుణులచే గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు తెలిపారు. గుండె సంబంధిత అనారోగ్య సమస్యల నిర్ధారణ పరీక్షలను ఆర్ బిఎస్ కె డీఈఐసి ఎంజీఎం లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు చేస్తారని, గుండె సంబంధ (పుట్టుకతో గుండెలో రంధ్రం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె వేగంగా కొట్టుకోవడం, గుండె శబ్దంలో మార్పులు, అప్పుడప్పుడు కండ్లు తిరిగి పడిపోవడం, ఛాతిలో నొప్పి, బరువు పెరగక పోవడం) సమస్యలతో బాధ పడుతున్నవారు ఈ క్యాంపును సందర్శించాలని సూచించారు. చిన్నపిల్లలనుండి నుండి 19సంవ్ల లోపు వయస్సుగల వారి వివరాలు ఆర్ బిఎస్ కె బృందాలకు తెలియస్తే వారిని ఆర్.బి.ఎస్.కె వాహనంలో ఎంజీఎంకు తుసుకెళుతారని, ఈ వైద్య శిబిరంను ములుగు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎంఅండ్ హెచ్ ఓ కోరారు. ఈ కార్యకర్రమంలో జిల్లా ఆర్ బిఎస్ కె ప్రోగ్రాం ఆఫీసర్ రణధీర్, కోఆర్డినేటర్ నరహరి, వైద్య బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రాజనారాయణ



స్టేషన్ ఘనపూర్,జనవరి28, మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని 14వ వార్డులో తాటికొండ ఆగమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ బాధిత కుటుంబ సభ్యులను పర్మార్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో రడపాక ఆరోగ్యం, మాతంగి కుమార్, మారపల్లి ప్రసాద్, చింత అంజి, మాతంగి అశోక్, ఆకారపు శశి, తాటికొండ దిలీప్, గట్టు చిరంజీవి, గట్టు వినయ్, హెడేన్ రాజు, సింగపురం ప్రణయ్, ప్రమోద్, గాదె రాజు, తాటికొండ బాచి, తాటికొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**



టేకుమట్ల జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య :పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు గద్దర్ అని గద్దర్ పోరాట పటిమ ముందు బండి సంజయ్ ఎంతటి వాడని, బండి సంజయ్ బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని,కనీస జ్ఞానం లేని నీలాంటి అజ్ఞానికి ఓటు వేయడం కరీంనగర్ ప్రజల దౌర్భాగ్యం తెలంగాణ ఉద్యమంలో తన మాట పాట ఆటతో యావత్ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసిన యుద్ధనౌక గద్దర్ అని కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి... లేకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు.బండి సంజయ్ తాను కేంద్రం మంత్రిని అనే విచక్షణ మరిచి గల్లి స్థాయి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.తెలంగాణ భావజాలం,తెలంగాణ అస్తిత్వం,పేదల పక్షాన పోరాడిన పోరాటయోధుల పై బిజెపికి ఎంత ద్వేషముందో మీ మాటలను బట్టి అర్థమవుతుంది.నీ వ్యాఖ్యలను బట్టి చూస్తే భవిష్యత్తులో ఈ దేశంలో ఆర్ఎస్ఎస్,బిజెపి భావజాలం ఉన్నవారికే ఏ ప్రతిభ పురస్కారాలు అయినా ఇస్తాం.ఎలాంటి అవినీతికి పాల్పడినా వాషింగ్ పౌడర్ నిర్మా సర్టిఫికెట్ ఇస్తాం అనే లాగా ఉన్నాయి.కనీస జ్ఞానం లేని నీలాంటి అజ్ఞానికి కరీంనగర్ బిడ్డలు ఓటు వేయడం, దరిద్రం కొద్దీ నీకు మంత్రి పదవి ఇవ్వడం తెలంగాణ ప్రజల కర్మ. గద్దర్ గురించి మాట్లాడే స్థాయి అర్హత లేని బండి సంజయ్.బేషరతుగా గద్దర్ గారికి, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని .మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# విద్యార్థిని, విద్యార్థులు వారి చట్టపరమైన హక్కులను తెలుసుకోవాలి

**న్యాయమూర్తి క్షేమ దేశ పాండే**



వరంగల్ లీగల్: జనవరి 28 :మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థిని, విద్యార్థులు వారి చట్టపరమైన హక్కులను తెలుసుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే అన్నారు. జాతీయ న్యాయ సేవ సంస్థ, నాల్సా ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కమలాపూర్ మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వివిధ చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల కళాశాల వసతి గృహాన్ని భోజనశాలను పరిశీలించి నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సౌజన్య పాఠశాల ఉపాధ్యాయులు, పి ఈ టి టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పేదల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం



**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్**

**సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కలకు క్షీరాభిషేకం**

ములుగురూరల్, జనవరి 28 ( మేజర్ న్యూస్ సూర్య ) : పేదల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదలకు వరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచంద్ర అన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున ప్రారంభించిన 4 పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందుతుండ డంతో మంగళవారం ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్రపటాలకు రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 4 కొత్త సంక్షేమ పథకాలను ప్రారంభించిందని, ములుగు మండలంలో జీవంతరావుపల్లి గ్రామంలో ఈ పథకాలు అమలు చేయడం సంతోషకరమన్నారు. రైతు భరోసా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినందుకు రైతులు అందరూ ఎంతో సంతోషంగా సంబరాలు జరుపుకున్నారని, సీఎం, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లలో రైతులను, పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం రేషన్ కార్డులు కూడా అందించలేదన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల ప్రభుత్వంగా పేరుగాంచిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వంశి క్రిష్ణ, ములుగు మండల పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు ఆలోత్ దేవ్ సింగ్, గ్రామస్తులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



చిట్యాల, జనవరి 28 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య ఉపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి లు మాట్లాడుతు భారత రాజ్యాంగం అమలు అయి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు. దేశ ప్రజలందరికి సమానంగా రిజర్వేషన్లు కల్పించి కుల మతాలకు అతీతంగా 18 సంవత్సరాలు నిండిన పౌరులకు ఓటు హక్కు కల్పించిన మహో న్నతమైన శక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ గారని అన్నారు. రాజ్యాంగాన్ని కొందరు మతోన్మాదులు మార్చాలని చూస్తున్నారని అన్నారు. భారత రాజ్యాం గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజేందర్, జన్నే యుగేందర్, సరిగొమ్ముల రాజేందర్, దొడ్డే శంకర్, పుల్ల ప్రతాప్, పాముకుంట్ల చందర్, ఉపాధ్యాయులు చింతల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసమే యూపిఎస్ విధానం

**ఏకీకృత పెన్షన్ విధానంని అమలు కానివ్వం**

**సిపిఎస్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రవికాంత్**



ములుగు రూరల్, జనవరి 28 ( మేజర్ న్యూస్ సూర్య) : సిపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని దశాబ్ద కాలంగా పోరాటం చేస్తుంటే జనవరి 24న కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి యుపిఎస్ విధానం తీసుకు రా వడం అప్రజాస్వామి కమని, ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందని సిపిఎస్ ఉద్యోగుల సంఘం తెలుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అన్నవరం రవికాంత్, మంకిడి రవి విమర్శించారు. ఈ విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు సామాజిక భద్రత కోణం లేదని ఆరోపించారు. యూనిఫైడ్ పెన్షన్ విధానంపై జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ మంగళవారం ములుగులో తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యుపీఎస్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. సిపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. యూపీఎస్ విధానం వల్ల ఉద్యోగి తన సర్వీస్ కాలంలో జమ చేసిన ప్రతినెల బేసిక్, డిఏ లో 10శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్ కు బదిలీ చేసిన తర్వాతనే ఉద్యోగికి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం అత్యంత దారుణమైన చర్య అన్నారు. దీనిని సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, సుప్రీంకోర్టు కేసును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు సుధాకర్, నరేష్, పత్తిరి శ్రీధర్, సమ్మయ్య, కుమారస్వామి, అరుణ, సౌమ్య, జయ, ఇందిర ప్రియ దర్శిని, బాలాజీ, రుక్షాన బేగం, అజ్మాత్ పాషా, ఉస్మాన్, సూరయ్య, నరహరి, వివిధ మండలాల ఉద్యోగ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి: పీక కిరణ్



కాటారం, జనవరి 28, మేజర్ సూర్య న్యూస్: సూర్యపేట జిల్లాలో కులంతర వివాహం చేసుకున్నాడని రాళ్లతో కొట్టి ఉరివేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేటలోని మామిళ్ల గడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అనే దళిత యువకుడిని బండరాలతో కొట్టి అతి దారుణంగా హత్య చేసి, జనగామ రహదారి నుంచి పిల్లలమర్రి వెళ్లే మూసి కెనాల్ కట్టపై మృతదేహాన్ని పడేశారు. మృతుడు కృష్ణ ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు, అమ్మాయి బిసి సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి వారి యొక్క తండ్రి, అన్న వాళ్ళ ఫ్రెండ్స్ తో ఈ హత్య చేయించారని మృతుడి భార్య ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తూ హత్య చేసిన నిందితులకు జాతీయ రాష్ట్ర ఎస్సీ కమిషన్ హైకోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకొని నిందితులకు ఉరిశిక్ష వేయాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘము రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగల సమ్మయ్య గౌడ్



వర్ధన్నపేట జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘము రాష్ట్ర క్యాలెండర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగల సమ్మయ్య గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చెంగల సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్రసమరయోధుడు గీత ఉద్యమ పితామహుడు బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ చేసిన పోరాటాల ఫలితంగా టి పి టి లు, సహకార సంఘాలు, పెన్షన్, ఎక్స్ గ్రేషియా వంటి సాధించుకున్నామని అన్నారు. గీత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తాటి, ఈత వనం పెంపకానికి ప్రతి గ్రామానికి 10 ఎకరాల భూమిని, కార్మికులకు బైకులు ఇవ్వాలని అదేవిధంగా బొమ్మగాని ధర్మక్షం గౌడ్ కంస్య విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిర్ర కుమరస్వామి గౌడ్,బండారి మల్లయ్య గౌడ్,బైరి కుమారస్వామి గౌడ్, జిల్లా నాయకులు బండారి కుమారస్వామి గౌడ్,సభ్యులు వల్లాల సుధాకర్ గౌడ్,చెంగల రవి గౌడ్,గండు మల్లేశం గౌడ్, చీకటి ఎల్లగౌడ్,చెంగల ఎల్లగౌడ్,బండారి వెంకన్న గౌడ్, గ్రామ గౌడ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతు మహిళా మృతి



వర్ధన్నపేట. జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రజిత అనే ఓ మహిళా ప్రైవేటు ఆసుపత్రి నిర్వాకం వల్ల ప్రాణాలు కోల్పోయింది పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రజిత కడుపునొప్పితో ఈనెల 25నలక్ష్మీ గణపతి ఆసుపత్రిలో చేరింది.పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేయగా చికిత్స పొందుతూ మంగళవారం రోజు రజిత మృతి చెందింది. మృతురాలి భర్త ఆరోగ్యం 25 వేల రూపాయలకు పైగా బిల్లు చెల్లించినప్పటికీ నిర్లక్ష్యపు వైద్యం చేసి నా భార్యను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్య మృతికి కారణమైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమ కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు గోడవ దిగారు అనంతరం మృతురాలి భర్త స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# జోరుగా జీరో దందా..

# ముందు పైలెట్ వెనక ఎస్కార్ట్




వెంకటాపురం నూగూరు జనవరి 28 సూర్య మేజర్ న్యూస్ : ఇసుక రవాణాలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్న నిర్వాహకులు, నిబంధనలు సైతం తుంగలో తొక్కుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. తాము ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. రాత్రివేళల్లో జీరో దందా సాగిస్తూ అక్రమాలు చేస్తున్నా అధికారులు కండ్లు మూసుకుంటున్నారు. రాత్రి వెళ్లే లారీలకు పైలెట్ ఎస్కార్ట్ వాహనాలతో మరీ తరలిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రీచ్లో టీజీఎండీసీ నిబంధన ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఇక్క నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు కనీసం ఇటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. దీంతో క్వారీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇసుక క్వారీల్లో జీరో వ్యవహారం జోరుగానే సాగుతుంది అనే ఆరోపణలు వెలివెత్తుతున్నాయి దొరికితేనే దొంగ అనే చందంగానే ఇక్కడి నిర్వాహకులు వ్యవహరిస్తు రాత్రి వేళల్లో వాటిని తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిబంధన ప్రకారం ప్రతి రీచ్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. అయితే ఏ రీచ్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయకపోవడంతో వెళ్తున్న ఇసుక ఎక్కడి నుంచి తరలివెళ్తుంది అన్న విషయంపై క్లారిటీ ఉండదు. లారీ డ్రైవర్లు, క్లీనర్లు చెప్పే సమాచారంతో అధికారులు విచారించినా తమ రీచ్ నుంచి ఇసుక వెళ్లలేదని తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ అధికారులు రీచ్లను తనిఖీ చేసినా అక్కడ లారీలకు సంబంధించిన ఆనవాళ్లు కూడా ఉండవు కాబట్టి తాము సేఫ్గానే ఉంటామని రీచ్ నిర్వాహకులు భావిస్తున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడంతోనే జీరో దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వాస్తవంగా రీచ్ల నుంచి తరలివెళ్లే ఇసుక లారీల రికార్డులు కూడా ఖచ్చితంగా మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. అయితే, ఇక్కడ అలాంటివి ఏమీ కనిపించడం లేదు.ఇసుక రీచ్ నిర్వాహకులు అపార్ట్మెంట్ కట్టించే వారితో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ ప్రాంతాల్లో అపార్ట్మెంట్ కట్టించే బిల్డర్లతో మాట్లాడుకున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా క్వారీ చేయాల్సిన ప్రాంతం సరిహద్దు దాటి ఇసుక తోడుతున్నారు. రాత్రి వేళ్లలో జీరో దందా చేసే చాలా లారీలు ఆరు గంటల తర్వాతనే లోడింగ్ చేస్తున్నట్లు సమాచారం అలా ముందుగా ఒప్పందం చేసుకున్న వారికి జీరో ఇసుక పంపించి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి ఎగనామం పెడుతున్నారు. అటు నిబంధనలు తొక్కి లారీల్లో అధిక లోడు, ఇటు లారీల వద్ద ప్రైవేటు సైన్యంతో వసూళ్లు, జీరో దందాతో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయం గండి కొట్టి క్వారీ యజమానులు కోట్లు గడిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి . మరి ఇదంతా టీజీఎండీసీ అధికారులకు తెలియదా..? అంటే తెలిసే జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. మిగతా ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ముందు పైలెట్.. వెనక ఎస్కార్ట్..

రాత్రి పూట జీరో ఇసుక తీసుకువెళ్లే వాహనాలను చాలా జాగ్రత్తగా తీసుకువెళ్తున్నారు. ఇసుక తగలించే లారీలకు పైలెట్, ఎస్కార్ట్ వాహనాలు కూడా ఉంటాయి. ఈ వాహనాల్లో తిరిగే వారు ముందుగా పోలీసులు, రెవిన్యూ అధికారుల చెకింగ్ విషయాలను గమనిస్తూ లారీలను ముందుకు నడిపిస్తుంటారు. గమ్యస్థానానికి చేర్చే వరకు ఎస్కార్ట్ వాహనాలు వారు అంటే వెళ్తున్నట్లు సమాచారం ఎక్కడైనా అధికారులు వాహనాల తనిఖీలు, కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టారంటే ఆ విషయం వెంటనే ఇంకో టీమ్కు సమాచారం అందిస్తారు. లారీలను క్షేమంగా తరలించేందుకు ఎస్కార్ట్గా ఉండే వాహనాల్లోని వారికి సమాచారం చేరవేస్తారు. వెంటనే ఆ లారీల్లోని ఇసుక ఎక్కడపడితే అక్కడ డంప్ చేసి తప్పించుకునే విధంగా స్కెచ్ వేస్తున్నారు. ఈ జీరో దందా కట్టడి చేయాలంటే రీచ్ ల వద్దనే కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# లారీని వెనకనుంచి ఢీ కొట్టిన మరో లారీ

**- క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్**

**- అతి కష్టం మీద బయటకు తీసిన 108 సిబ్బంది**

**- ములుగు మండలం మల్లంపల్లి వద్ద అర్థరాత్రి ఘటన**

ములుగు రూరల్, జనవరి 28 ( మేజర్ న్యూస్ సూర్య) : ఇసుక లోడుతో వెళ్తున్న లారీని మరో లారీ వెనుక నుంచి ఢీ కొట్టిన సంఘ టనలో డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కు పోగా అతి కష్టం మీద 108 సిబ్బం ది బయటకు తీసిన సంఘటన ములుగు మండలం మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఒంటిగంటకు జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. టీజీ 07 యూ 1149 నెంబర్ గల లారీ లో డ్రైవర్ బాలకృష్ణ ఏటూరునాగారం నుంచి ఇసుక లోడుతో ములుగు మీదుగా హైదరాబాద్ కి వెళ్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున ఒంటి గంటకు మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జి వద్దకు చేరుకోగా ముందు వెళ్తున్న లారీ రోడ్డుపై గతుకులతో ఒక్కసారి బ్రేక్ వేశాడు. గమనించకుండా డ్రైవర్ బాలకృష్ణ ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్లోనే ఇరుక్కున్న బాలకృష్ణను 108 సిబ్బంది మరో లారీ డ్రైవర్ల సహాయంతో తాళ్లను కట్టి అరగంట శ్రమించి బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ బాలకృష్ణ కు కాలు చేయి విరగగా తలకు గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అందించిన 108 పైలట్ శంకర్, ఈఎంటి నాగరాజు వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



### ప్రజా ప్రభుత్వ వారధి సూర్య దినపత్రిక

### సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు





దంతాలపల్లి జనవరి 28( సూర్య) మేజర్ న్యూస్ మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ పంతం విజయేందర్ ఆధ్వర్యంలో2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా వ్యవహరించే వి పత్రికలని అన్నారు,సూర్య దినపత్రిక ఎల్లవేళలా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజలకు న్యాయం జరిగేవిధంగా ముందుకు సాగుతున్న దినపత్రిక సూర్య అని అన్నారు,పాఠకుల మనసుకు అనుగుణంగా ముందుకు సాగితుందని సూర్య పత్రిక పనితీరును కోనియాడారు ఈ సందర్బ%శీ%గా పాఠకులకు ప్రజలకు నూతనసంత్సరా శుభాకాంక్షల తెలియజేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యునిన్ నాయకులు పంతం సురేందర్,అనపర్తి వీరన్న, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,నర్సయ్య,కానిస్టేబుల్ వెంకన్న,రాజు, సురేష్,షెఫీ,శ %శీ%కర్,లోకేష్,శ్యామ్,మాజీ సర్పంచి అల్లం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

### తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య)తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన విషాద ఘటన మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొక్కిస రాజు (36) యధావిధిగా కల్లు గీసేందుకు మంగళవారం తాటి చెట్టు ఎక్కాడు. తాటి చెట్టుపై పామును చూసి ఒక్కసారిగా భయపడ్డాడు. దీంతో భయాందోళనకు గురైన రాజు తాటి చెట్టు పై నుంచి జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. రాజుకు భార్య స్వప్న, ఇద్దరు పిల్లలు ఈశ్వర్, ప్రణవి ఉన్నారు. రాజు మృతితో గట్లనర్సింగాపూర్ లో విషాదం నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# రోడ్డు భద్రత... మన అందరి బాధ్యత..!







### రోడ్డు భద్రత... మన అందరి బాధ్యత..!

### -నియమాలు అందరూ పాటించాలి

### -రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం బలవుతున్న యువత

### -ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

### -శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానించిన పోలీసులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య ):రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రు సెంటర్ మీదిగా అండర్ బ్రిడ్జి, మదర్ తెరెస్సా బొమ్మ, బస్ స్టాండ్ రోడ్డు, నర్సంపేట బైపాస్, వైస్సార్ బొమ్మ, మునిసిపల్ ఆఫస్ నుండి తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించి బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుంచి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,రోడ్డు ప్రమాదాల కారణంగా నష్టపోతున్న వారిలో 60 నుంచి 70 శాతం యువతే ఉన్నారని చెప్పారు. కాబట్టి రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరు పూడ్చలేరని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. జిల్లాను యాక్సిడెంట్స్ ఫ్రీగా మార్చడానికి అన్ని



రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ డ్రైవింగ్ చేసి కష్టాల పాలవకుండా బాధ్యతగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించాలని, గుర్తు చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ ను బహుకరించారు. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బయ్యారం సీఐ రవి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ శంకర్,ఇతర అధికారులు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందించాలి

### నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా

### అధ్యకుడు చెల్లమల్ల కిరణ్

### జిల్లా నాయకులు పంతం విజయేందర్ డిమాండ్

దంతాలపల్లి జనవరి28 (సూర్య)మేజర్ న్యూస్ డోర్నకల్ నియోజక వర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెల మల్ల కిరణ్,ప్రింట్ మీడియా జిల్లా నాయకులు పంతం విజయేందర్ డిమాండ్ చేసారు.దంతాల పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అనపర్తి వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టుల అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల స్థితి గతులు మారడం లేదని పేర్కొన్నారు..ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక ఎం ఎల్



ఏ రామ చంద్రు నాయక్ స్పందించి వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా చొరవ చూపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టునాయకులు వెంకట్ రెడ్డి,సురేందర్,ప్రభాకర్ శ్రీనాథ్,విజయ్,సృజాన్,సతీష్,నాగరాజు ,వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాకోసం కష్టపడ్డవారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా





**-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**

**-ఘనంగా శంతన్ రామరాజు దంపతుల జన్మదిన వేడుకలు.**

**-ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే దంపతులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య ): తన గెలుపు కోసం కష్టపడ్డవారిని కంటికి రెప్పలా కాపాడుకుంటనాని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.తెలంగాణ ఉద్యమకారుడు,రాష్ట్ర బీసీనేత శంతన్ రామరాజు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరాం నగర్ బీసీ కాలనీలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఉమా మురళీ నాయక్ దంపతులు హాజరైయ్యారు.అపూర్వస్వాగతం పలికారు.శాలువాకప్పి, బొకే ఇచ్చిన అనంతరం టపాసులు పేలుస్తూ 'రెడ్ కార్పెట్" పరిచి, గజమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. తన అనుచరుడు శంతన్ రామరాజు దంపతుల ఇరువురి పుట్టినరోజు ఒక్కరోజే కావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యానందాన్ని వ్యక్తంచేశారు. కేక్ కట్ తినిపించి ఇద్దరినీ ఆశీర్వదించారు. బోజనానతరం ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అత్యదిక మెజారిటీతో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన మానుకోట నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలకూ రుణపడి వుంటానన్నారు.తన గెలుపులో ముఖ్యభూమిక పోషించిన శంతన్ రామరాజు లాంటి నిఖార్సైన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గత రెండున్నర దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసాడని కొనియాడారు. ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా తాను నిర్దేశించుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ పనిచేస్తున్న శంతన్ రామరాజుకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజల ఆశీర్వాదంతో వచ్చే నాలుగేళ్లలో మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మారుస్తానని అన్నారు. శంతన్ రామరాజు మాట్లాడుతూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే మురళీ నాయక్ అని అన్నారు. ప్రజల ఆశీస్సులతో త్వరలోనే ఖాయంగా మంత్రిపదవి వరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మురళీ నాయక్ నాయక్ హయాంలో నాలాంటి ఉద్యమకారులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలోశనిగపురం మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి, తెలంగాణ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్ రావు, ఆంధ్రప్రభ స్టాఫర్ మహ్మద్ సుభాని, సీనియర్ జర్నలిస్ట్ గొర్రె చిట్టిబాబు, రామరాజు సాగర్, ఆవేత్ కుమార్, చిట్టిమల్ల శ్రీమన్, చుక్క శ్రీనివాస్, బండి శ్రీహరి, వేల్పుల లక్ష్మణ్, విష్ణు, బోయిని విజయ్, లకావత్ కిషన్, సురేష్, రాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యపై ముందుంటాం



**.డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు**

**డిటిఎఫ్ నూతన మండలశాఖ ఎన్నిక**

**వరుసగా రెండవసారిమండల**

**అధ్యక్షులుగా రాజు ఏకగ్రీవం**



నెల్లికుదురుజనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) ఉపాధ్యాయుల సమస్యలుతెలుసుకుంటూ ముందుండిసమస్యలపై పోరాడుతామనిడి టి ఎఫ్ మండలనూతనఅధ్యక్షులుమండలరాజు అన్నారు. మంగళవారంమండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ నెల్లికుదురు పాఠశాలలో సాయంత్రం నాలుగున్నర గంటలకు ఏర్పాటు చేసినసమావేశానికి డిటిఎఫ్ ఎన్నికల పరిశీలకులు,డి టి ఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ బుధారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో,డిటిఎఫ్ నెల్లికుదురుమండల నూతన కమిటీని ఏర్పాటుచేశారు.మండలంలోని నైనాలఎంపీయుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మండల రాజువరుసగారెండవసారి మండలఅధ్యక్షులుగా ఎం రాజు ప్రధాన కార్యదర్శిగా ఎం సుధాకర్ ఉపాధ్యక్షులుగా హరి సింగ్ పుష్పనీలా కార్యదర్శులుగా కే రామస్వామి ఆర్ దేవేందర్ ఎల్ సవిత మరియు జిల్లా కౌన్సిలర్లుగా పి యాదగిరి డి రాజశేఖర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ బి వినయ్ కుమార్ సభ్యులు అమర్ మరియు కె వెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.అనంతరం మండల అధ్యక్షులు రాజుమాట్లాడుతూ మండలంలో అధికారులు ఎటువంటి తప్పులు చేసిన వెంటనే పసిగట్టి అవినీతిని నిరోధించే సంఘముగా డిటిఎఫ్ అవతరించిందని తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడంలో ముందుండే సంఘం డిటిఎఫ్ అని అన్నారు.పెండింగ్ లో ఉన్న డీఎలను వెంటనే ప్రకటించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భీమదేవరపల్లిలో సీఆర్పీల సర్వే



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఓఎస్సీ సర్వే నిర్వహించారు. భీమదేవరపల్లి కేంద్రంలో ఎంఈఓ సునీత రాణి ఆదేశాల మేరకు ఇప్పటి వరకు బడిలో నమోదు కాని పిల్లల కోసం ఓ ఎస్ సి సర్వేను నిర్వహించారు. సర్వేలో నలుగురు పిల్లల్ని గుర్తించి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు వారు తెలిపారు. మండలంలో బడి బయట ఉన్నటువంటి పిల్లల సమాచారం తమకి తెలియజేయాలని, 6 నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు తప్పకుండా విద్యాభ్యాసం చేస్తూ ఉండాలన్నారు. ఈ సర్వేలో కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్, సీఆర్పీలు మాడుగుల హిమాసాగర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**దంతాలపల్లి పోలీస్ అద్వర్యంలో**

**హెల్మెట్ తో బైక్ ర్యాలీ..**

**హెల్మెట్ ధరించి- ప్రాణాలు కాపాడుకోండి**

**-వాహన దారులకు గులాబీ పువ్వులు**

**అందించిన ఎస్సై రాజు**





దంతాలపల్లి జనవరి28 (సూర్య మేజర్ న్యూస్ ): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం దంతాలపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ తో బైక్ ర్యాలీ లో పాల్గొన్న మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల యువత మరియు ప్రజలు.ర్యాలీ అనంతరం ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ బైక్ పై ప్రయాణించేప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అది మన విధి బాధ్యత అని తెలిపినారు యాక్సిడెంట్ అయిన సందర్భంలో తలకు దెబ్బ తగలకుండా కాపాడుకోవాలంటే హెల్మెట్ విధిగా ధరించాలని లేకపోతే తలకు దెబ్బ తాకడం వల్ల ఎక్కువ ప్రమాదం జరిగి,ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నది కావున తమ భార్య పిల్లల్ని ,తన కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని బైక్ మీద ప్రయాణించేప్పుడూ విధిగా, తమ బాధ్యతగా హెల్మెట్ ధరించాలని తెలిపినారు. అలాగే హెల్మెట్ ధరించి ప్రయాణించేటువంటి వాహనదారులకు గులాబీ పువ్వు మరియు చాక్లెట్స్ అందజేసినారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంకటేశ్వర్లు నరసయ్య చెన్నయ్య, రాజు, వెంకన్న, మహేష్,శాంక్

# మందకృష్ణ మాదిగ కు సివిల్ కాంట్రాక్టర్ల అభినందనలు



హసన్పర్తి, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య). పద్మశ్రీ బిరుదు పొందిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగలు హైదరాబాదులో వరంగల్ కు చెందిన సివిల్ కాంట్రాక్టర్లు సోమవారం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు-వేల గొంతుకలు సభకు తమ సంపూర్ణ మద్దతు, సహాయ, సహకారాలు ఉంటాయని సివిల్ కాంట్రాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్లు బొక్క కుమార్, జన్ను సతీష్, సుదర్శన్, సిహెచ్. నరసయ్య, మామిడి రవీందర్, అశోక్, జి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### వారి అంత్యక్రియల్లో పాల్గొన్న

### జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్..



నడి కూడ జనవరి 28 మేజర్ న్యూస్: నడి కూడ మండలం నార్లపురం గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కబడ్డీ క్రీడాకారుడు శనిగరపు రవీందర్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది. వారి పార్థివ దేహాన్ని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాబట్టి క్రీడాకారులు సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. రవీందర్ అంతిమయాత్రలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొని పాడె మోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారి మరణం చాలా బాధాకరమని అన్నారు. రవీందర్ అంతిమయాత్రలోయండి. అజీజ్ ఖాన్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ హన్మకొండ జిల్లా. యండి అబుల్లా ఖాన్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఆకుల సారంగపాని హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పసుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు హన్మకొండ జిల్లాపరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని కబడ్డీ సీనియర్ ప్లేయర్స్ గోవింద సురేష్ గూడలి సదన్ కుమార్ దుప్పటి సదానందం ఏకు సుధాకర్ సర్పంచి సమ్మయ్య మరియు కబడ్డీ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి





తొర్రూర్ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)ప్రజాయుద్ధ నౌకగద్దరన్న పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని పంజాల బుచ్చి రాముల అన్నారు. తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ సాంస్కృతిక శాఖ అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేవ కళాకారులు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చి రాములు కేదాసు రమేష్ మాట్లాడుతూ, ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న పై, చేసిన అనుచిత వ్యాఖ్యలను, బండి సంజయ్, వెనక్కి తీసుకొని యావత్ కళాకారుల లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో కులాల మధ్య మతాల మధ్య, కళాకారుల మధ్య, చిచ్చు పెట్టాలని, చూస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. గద్దర్ అన్న తెలంగాణ సమాజమే కాక దేశ ప్రజల గుండెల్లో తనదైన శైలిలో పాటల ద్వారా మాటల ద్వారా చెరగని ముద్ర వేసుకొని ప్రజా చైతన్యానికి, పురుడు పోసిన గొప్ప వ్యక్తి గద్దర్ అన్న అన్నారు. ఇలాంటి ప్రజాయుద్ధం నౌక అయిన గద్దర్ అన్నను, అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ కి తెలంగాణ ప్రాంతంలో రాజకీయ పుట్టగతులు ఉండవని జోష్యం చెప్పారు. సంజయ్ తెలంగాణ ప్రాంతంలో తన తీరు మార్చుకోకపోతే, బిజెపి పార్టీకి బండి సంజయ్ కి, తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు సుంచు సంతోష్ మానుకోట జిల్లా కాంగ్రెస్స్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారులు చెట్టబోయిన యాకన్నా పసునూరి జంపయ్య బురా సాగర్ గిరిదర్ బచ్చలి వెంకన్న వినయ్ మహేష్ ప్రభాకర్ రామూర్తి తదితర కళాకారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం**

**- కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుంటామంటున్న ప్రజలు**

**- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుంది**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి**

కమలాపూర్ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజు పల్లి గ్రామాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. గ్రామంలోని లబ్ధిదారులందరికీ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ కావడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువిరిసింది. రైతు లబ్ధిదారులతో కలిసి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి గ్రామస్తులందరం రుణపడి ఉంటామని చెప్పారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని గ్రామస్తులు చెప్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని కొనియాడారు. ప్రతిపక్షాల అసత్య ఆరోపణలు ప్రజలు ఎవరు పట్టించుకోవద్దని కోరారు. ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చుక్కలు చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, సముద్రాల ప్రభాకర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సముద్రాల రమేష్, సముద్రాల శ్రీనివాస్, అంబాల సమ్మయ్య,సదయ్య మాజీ వార్డు సభ్యులు సత్యం, వెంకటేష్, భార్గవ్, ఇసంపల్లి శంకర్, ఎల్లబోయిన శ్రీనివాస్, నాగుర్ల రామయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి ఎస్సై రవి కుమార్



నర్సంపేట, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై రవి కుమార్ అన్నారు. మంగళవారం రోజున నర్సంపేట బస్ స్టేషన్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేశారు,ఈ సందర్భగా ఆయన ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పత్రాలు మరియు హెల్మెట్ తో ప్రయాణం చెయ్యాలి అని సూచించారు. హెల్మెట్ తో ప్రయాణం మీకు మీ కుటుంబానికి రక్షణగా ఉంటుంది అని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కీర్తి రెడ్డి



శాయంపేట, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొత్తగట్టసింగారం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు తోట సమ్మయ్య తల్లి తోట చిన్న ప్రమీల అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి సందర్శించి ప్రమీల పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆమె వెంట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నరహరి శెట్టి రామకృష్ణ,సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి,నాయకులు ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

## 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ఉండాలి

### సి ఐ సూర్య ప్రకాష్





గూడూరు జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య ): వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు 18 సంవత్సరాల నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి హెల్మెట్ తప్పక ధరించాలని సిఐ సూర్యప్రకాష్ అన్నారు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పోలీసు వారి ఆధ్వర్యంలో

గూడూరు పోలీస్ స్టేషన్ నుండి రహదారి పై అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా గూడూరు సిఐ సూర్యప్రకాష్. ఎస్సై గిరిధర్ రెడ్డి లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం యువత బలవుతున్నారని రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని హెల్మెట్ ధరించడం వల్ల తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని అదేవిధంగా గుట్కా వంటి వాటికి దూరంగా ఉండాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# ఎర్రగట్టు గుట్ట వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



హసన్పర్తి, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య). హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన..రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిగినందున హసన్ పర్తి ఎర్రగట్టుగుట్ట సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాల అభిషేకం చేశారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి కాంగ్రెస్ నాయకులు అనిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 4 పథకాలను ప్రాజెక్టు లో భాగంగా పెంబర్తి గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారని గుర్తు చేస్తూ గత 10 ఏళ్ల లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డును విడుదల చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మాటిచ్చిందంటే మాట తప్పదన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి. ఇందిరమ్మ ఇల్లు వస్తుందని, ఎవరు అధర్య పడద్దన్నారు. అలాగే రైతు భరోసా కింద సంవత్సరానికి 1200 వేల నిధులు విడుదల అయ్యాయని మండలాల గ్రామాల వారిగా ప్రతి ఒక్కరు అకౌంట్లో డబ్బులు పడుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 4 పథకాలలో 6 87,677 మంది లబ్ధిదారులతో రికార్డు బ్రేక్ అని ఇది ఒక కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్, మంద రాజు, జన్ను రవీందర్, దయాకర్, పుల్ల రవీందర్. బస్కురి శ్రీనివాస్. నరోత్తం రెడ్డి, రాజిరెడ్డి. చాణిక్య రెడ్డి, బుక్యరాజ్, రవి, చిర్ర విజయ్, బిగుల్లా సురేష్. స్వాతి, మదన్ గౌడ్, మధుసూదన్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి ఎర్ర ప్రకాష్, సునీల్. తిరుపతి, ప్రభాకర్. మొగిలి. దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ఖబర్దార్

### -బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

### నియోజకవర్గ యూత్ కాంగ్రెస్

### అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట, జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య):భారత దేశ మొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్. అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ పైన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ తో కలిసి నకేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిర గాంధీ ,తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ని అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ ప్రజానీకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు.లేనిపక్షంలో బండి సంజయ్ నీ తెలంగాణ రాష్ట్రంలో తిరగకుండా యువజన కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ కి పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలకందుల రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కిసరి అజయ్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్, కోరే రాజేష్, మైదం రాకేష్, మంద నరేష్, చిట్టి ప్రశాంత్, అల్లి అనిల్, గద్ద అఖిల్ , తదితరులు పాల్గొన్నారు.



# సీఎం, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తొర్రూరుజనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందన్నారు విత్తనాలు సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడు సహాయం చేస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి పథకాలు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,నాయకులు గుండాల నర్సయ్య, తాళ్లపల్లి బిక్షం గౌడ్, నల్లపు రాజు,నల్లమాస సమ్మయ్య, జలీల్,సుదర్శన్, బచ్చలి లక్ష్మణ్, ఇమ్మడి శ్రీనివాస్, వెంకన్న యాదవ్, మల్లారెడ్డి, హేమంత్, వెలుగు మహేశ్వరి, సాగర్, బంధు వెంకన్న, వై. శ్రీనివాస్, గిరిధర్,బానోతు నరేష్, మధు, అనిత, మేఘ్య నాయక్, రమేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు లో సోలార్ పెట్టడానికి వ్యతిరేకిస్తున్న ప్రజలు





కమలాపూర్ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని 143 సర్వే నెంబర్ లో గల భూమిలో ప్రభుత్వం సోలార్ ప్రాజెక్ట్ పెట్టడాన్ని గూడూరు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం సోలార్ పెట్టడానికి చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవో గుండె బాబు తో పాటు డిప్యూటీ ఎమ్మార్వో కి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే గ్రామానికి సంబంధించిన భూమిలో పలు విద్యాసంస్థలు నిర్మించారని, భూమిని కోల్పోయి తీవ్ర నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు లేకుండా ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 143 గల సర్వే నంబర్ స్థలంలో ఇప్పటికే ఐకెపి సెంటర్ పెట్టారని గూడూరు క్లస్టర్ కింద ఉన్న చుట్టుపక్కల గ్రామాల రైతులకు వడ్లు ఆరబోసుకోవడానికి స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. గూడూరు లోని యువకులు ఆట స్థలం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోలీసు ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్న యువకులకు గ్రౌండ్ లేక వ్యాయామాలకు ఇబ్బందిగా ఉందని దానికోసం మినీ గ్రౌండ్ నిర్మించాలని కోరుతూ ఈ స్థలంలో ఎటువంటి సోలార్ ప్రాజెక్టును నిర్మించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాక కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పాక లక్ష్మి రవీందర్, టిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ సంగని సాంబయ్య , మాజీ వార్డ్ మెంబర్ నరిగే రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి బాబు,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి శెట్టి శేఖర్, వంగ అశోక్, గ్రామ యూత్ సభ్యులు కుమ్మరి ప్రకాష్, పున్నం, శివ, అఖిల్, రామకృష్ణ,శివ, శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ,ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో వివిధ నేరాల్లో పట్టుబడ్డ వాహనాలు వేలం



తొర్రూర్ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ ఎక్సయిజ్, ప్రోహిభిషినరీ పరిధిలో పట్టుకున్న వాహనాల వేలంపాట ను మంగళవారం నిర్వహించారు.ఎక్సయిజ్, ప్రోహిభిషినారీ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు, ఆదేశానుసారం జిల్లా అధికారి బి. కిరణ్ ఆధ్వర్యంలో ఏపీ, ఈ ఎస్ (జనగాం ) తొర్రూర్ ఇంచార్జి ఆర్ ప్రవీణ్ ఆధ్వర్యం లో పట్టణం లోని ఎక్సయి జ్,ప్రోహిభిషినారీ కార్యాలయం వద్ద వివిధ కేసుల లో పట్టుకు న్న స్వాధీనం చేసుకున్న వాహ నాలకు వేలం పాట నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ ఆర్ ప్రవీణ్ వివరాలు వెల్లడించారు. పట్టుబడిన 57 వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ 24 లక్షల61వేయి 550లు వేయగా 53 వాహనాలను వేలం పాట లో తీసుకున్నారని చెప్పారు. వీటి అప్సెట్ విలువ రూ 16,73,050 లు గాను వేలంపా ట ద్వారా రూ.2247020లు ఆదాయం వచ్చిందని చెప్పా రు. ఈ కార్యక్రమం లో ఎస్సై రవళి రెడ్డి, ఈ ఎస్ ఐ ఎన్ శంకర్,సిబ్బంది, వేలం పాట దారులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



### ప్రజా సేవా కు దక్కిన గౌరవం
### ఎంజిఎం మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం
### వరంగల్ జిల్లా ఇంచార్జీ పల్లె ఉదయ్

వరంగల్ ప్రతినిధి జనవరి28 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ ఎంజిఎం ఉద్యోగుల అధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ జిల్లా ఇంచార్జీ పల్లె ఉదయ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ,వేల్పుల సూరన్న మున్నూరు కాపు,జాతీయ పొల్యూట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ,జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ-రాష్ట్ర అడ్వైజర్ కొత్తూరు ప్రభాకర్ మాదిగ వరంగల్ జిల్లా ఇన్చార్జి ,రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రజాసేవకు నలభై ఏళ్ల ప్రజా జీవితం -ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత,పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ,పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ హర్షించారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎంప్రెసిడెంట్ రేనుకుంట్ల నెల్సన్,వైస్ -ప్రెసిడెంట్,ఎస్ బి ప్రభాకర్, జే ఆనందం,కే రాధ,సంపత్,డి అశోక్,ఎం రాజేశ్వర్,ఎస్ లింగమ్మ,మంద సుమలత ,ఎ సుమన్ రాజ్,ఏం సంజీవ, సిహెచ్ మహేందర్,ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే ఆవరణలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన , ఎమ్మెల్యే నాయిని, ఎంపీ డాక్టర్ కడియం కావ్య



### ఏడాదిలోపు కాజీపేట నూతన బస్టాండ్ ఏర్పాటు
### నూతన బస్టాండ్ ఏర్పాటుతో తీరనున్న ప్రయాణికుల కష్టాలు
### వరంగల్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
### ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు
### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య

కాజీపేట జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ సికింద్రాబాద్ ఎం గోపాల్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రంజల్ కేశవరాణి బృందంతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య స్థలాన్ని పరిశీలించారు. అధికారులతో కలిసి మ్యాప్ ద్వారా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,ఎంపీ డా. కడియం కావ్యలు మీడియాతో మాట్లాడుతూ వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలియజేశారు. కాజీపేటలో నూతన బస్టాండ్ ఏర్పాటు కోసం అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించామని వెల్లడించారు. ఏడాదిలోపు కాజీపేట లో నూతన బస్టాండును ప్రారంభించబోపోతున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అని పేర్కొన్నారు. బస్టాండు ఏర్పాటుతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందించడం జరుగుతుందని వారన్నారు. పార్లమెంట్ లో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్థినులకు వీడ్కోలు సభ



ఇనుగుర్తి, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలోని గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు మిగతా తరగతుల విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయులు మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి,అతిథులుగా ఇంచార్జ్ ఎంఈఓ రూపారాణి,డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న,పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినిలు సమయాన్ని వృధా చేయకుండా వచ్చే వార్షిక పరీక్షల్లో పట్టుదలతో ఏకాగ్రతగా చదివి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ,ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

## పద్మశ్రీ రావడం పట్ల హర్షం

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య):ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకుల ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ఆరోగ్యశ్రీ, వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచేందుకు మందకృష్ణ చేసిన కృషిని కొనియాడారు. ఆయన చేసిన 30 ఏండ్ల కృషికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, నాయకులు రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, మాడుగుల అశోక్, మాడుగుల తిరుపతి, బొల్లంపల్లి రమేష్, సదానందం, సురేష్, స్వామి, రాజ్ కుమార్, రవి, కొమురయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత ను వెలికి తీయడానికి జూగుల్ ఫెస్ట్ పోటీలు





## విజేతలకు జ్ఞాపికలు అందజేసిన ప్రిన్సిపాల్

వరంగల్ ప్రతినిధి జనవరి28 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలలు, పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకత ను వెలికి తీసేందుకు సికెఎం ప్రభుత్వ ఆర్ట్స్%డ%సైన్స్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జూగుల్ ఫెస్ట్-25 పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.కళాశాలలో హ్యూమానిటీస్,సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విభాగాలు ఏర్పాటుచేసిన ప్రదర్శనాలను పాఠశాల చిన్నారుల ను ఎంతో సంతోష పరిచాయి. అనంతరం వ్యాసరచన, పాటలు,నృత్యం విభాగాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శశిధర్ రావు బిఎస్సి చదువుతున్న విద్యార్థి శివుడు తాను సొంతంగా రచించి పాడిన ఓ నవ యువత పాటను ఆవిష్కరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో ఎంతో ఉన్నత స్థాయికి చేరారని, కళాశాలలో ప్రయోగశాలలు అనుభవంగా అధ్యాపకులు, ఈ లైబ్రరీ,బాలికలకు వసతి గృహం,విశాలమైన ఆట స్థలం అందుబాటులో ఉన్నాయని డిగ్రీలో అన్ని సబ్జెక్టుల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.విద్యార్థులు తమ కళాశాలలో ప్రవేశాలు తీసుకోవడానికి మొదటి ప్రాధాన్యత ఎంచుకోవాలని కోరారు.అనంతరం వ్యాసరచన,పాటలు, బృంద నృత్య పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి,జోగుల్ ఫెస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ కే ఎల్ వి.వరప్రసాదరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి. సతీష్ కుమార్, కన్వీనర్ ఎస్ .అనిల్ కుమార్, సూపరిండెంటెంట్ జి శ్రీనివాస్, గెస్ట్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## మాట ఇచ్చాం అమలు చేశాం.

## రైతుల ఖాతాలో జమ అవుతున్న

## రైతు భరోసా" అమౌంట్

## రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ

## నోముల ప్రశాంత్ యాదవ్



కొత్తగూడ జనవరి 28 (మేజర్ న్యూస్ (సూర్య)ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామనిచెప్పిన రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులనుజమచేసిందని, మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వ అనిజిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నోముల ప్రశాంత్ యాదవ్ అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, బి ఆర్ఎస్ పార్టీ చేసిన అప్పుకు సంబంధించి నెల నెల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రశాంత్ యాదవ్ అన్నారు.

# పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం



## జిల్లా వైద్య అధికారి సాంబశివరావు

వరంగల్ ప్రతినిధి జనవరి28 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా ఎంజీఎం హాస్పిటల్ లో తేదీ 30 గురువారం రోజున కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ వారి ఆదేశానుసారం అర్ బి ఎస్ కె,డి ఈ ఐ సి మరియు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నటువంటి 0 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు ఉచిత ఎకో వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.ఈ వైద్య శిబిరం పిల్లల ఓపి విభాగం పైన డిఇఐసి సెంటర్ నందు ఉ:9 గంటల నుండి సా:5 గంటల వరకు కొనసాగుతుంది. కావున వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వారందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు సూచించారు.

## పరామర్శ.



కురవి జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలం గాజా తండా బి ఆర్ ఎస్ నాయకులు బానోత్ భాష ప్రమాదవ శాత్తు గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య. మాజీ ఎంపీటీసీ సంజీవ గారు మాజీ ఎంపీటీసీ చంద్రా రెడ్డి ,మాజీ సర్పంచ్ రామచంద్రు ,సపవట్ శ్రీను ,కృష్ణమూర్తి తదితరులున్నారు.

### బదిలీ అయిన కానిస్టేబుల్ షఫీ కి ఘన సన్మానం

### - మంచికి మారుపేరు కానిస్టేబుల్ యస్ కె షఫీ

### - దంతాలపల్లిఎస్సై రాజు



దంతాలపల్లి జనవరి28 (సూర్య)మేజర్ న్యూస్ దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేసి బదిలీ పై వరంగల్ కమిషనరేట్ కు బదిలీ అయిన ఎస్ కె షఫీ దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పోలీస్ సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు,ఆయననుఘనంగా సన్మానించారూ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు,మనపోలీస్ వృత్తికి తగిన న్యాయం చేస్తూ,అందరితో మంచి ఆప్యాయతను కలిగి ఉండి,మంచి అనురాగం కలిగిన కానిస్టేబుల్ షఫీ అని అన్నారు,వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్థిస్తే ఎక్కడైనా మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు,ఉద్యోగ రీత్యా ఎవరికైనా బదిలీలు సహజమే నని అన్నారు,ఎక్కడున్నా బాధ్యతలు సక్రమంగా నిర్వహించి ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు,తోటి కొనిస్టేబుళ్లు అందరూ ఆయనతో ఉన్న అనుబవాలను వీడ్కోలు సమావేశంలో,పంచుకున్నారు,ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,జానయ్య,నర్సయ్య,కానిస్టేబుల్,ఎమ్. వెంకన్న,రాజు,గణేష్,యకన్న,సురేష్,శంకర్,శ్యామ్,భగ్గు,లోకేష్,శ్రీనివాస్ రెడ్డి,తదితర కానిస్టేబుల్ పాల్గొన్నారు

### పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్ సేఫ్టీ 100 డయల్ 1930 డయల్ యొక్కప్రాముఖ్యత గురించి వివరించిన మడికొండ పోలీసులు



కాజీపేట జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య కాజీపేట మండలంలోని మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అయోధ్య పురం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కార్మికులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ఆదేశాల మేరకు రోడ్ సేఫ్టీ గురించి, 100 డయల్ చేయడం వలన కలిగే లాభాల గురించి, 1930 డయల్ యొక్క ప్రాముఖ్యతల గురించి, సైబర్ నేరాల గురించి, మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాల గురించి, వివిధ అంశాలపై మడికొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జయరాజు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని కార్మికులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయోధ్య పురం రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో దాదాపు 30 మంది కార్మికులు పాల్గొన్నారు.

# కేసముద్రం మున్సిపల్ కమిషనర్ గా ప్రసన్న రాణి





### ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ

### మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మార్కెట్ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు

కేసముద్రం,జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రంను మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేయగావరంగల్ మున్సిపల్ ఉప కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న కె.ప్రసన్నరాణిని కేసముద్రం మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ మొదటి కమిషనర్ గా ప్రసన్న రాణి కేసముద్రం స్టేషన్ జీపీ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈసందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో ఘనంగా సత్కరించారు. కాగా కేసముద్రం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీఎంఏ కు చెందిన షాహిద్ మసూద్ ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్,ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు, ఓలం రమేష్,ఎండీ.అయూబ్ ఖాన్,ఓలం మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, కళ్లెం శ్రీనివాస్, సామ సుధాకర్, ఎండీ తాజోద్దీన్,ఎండీ.నవాజ్, తరాల సుధాకర్, ఎలేందర్,ఎండీ. రషీద్ ఖాన్,ఎండీ.నయీం, అల్లం నిరంజన్, దాస్యం లక్ష్మణ్, బనిశెట్టి వెంకటేష్, సామల నరసయ్య, తోట సుధాకర్, రాము, ఉప్పలయ్య, శేఖర్ రెడ్డి, కుమార్, రామ చందర్,తోట అఖిల్, ఎండి. సమీర్, హరికృష్ణ,అభి,ఫని,ఎండీ. నూరొద్దిన్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి

### పెనుగొండ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో



కేసముద్రం, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో విద్య నభ్యసించి రానున్న పదవ తరగతిలో వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కేసముద్రం మండలంలోని పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో నిర్వహిస్తున్న స్పెషల్ టెస్ట్ తీరును గమనించి పలు సూచనలు అందజేశారు. పదవ తరగతి విద్యార్థుల కు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందించా మని మరింత మెరుగైన విద్యను అభ్యసించడానికి గాను ఇంగ్లీష్ ఐపాస్ ను కూడా అందిస్తామని తెలిపారు. అందరు విద్యార్థులు స్పెషల్ టెస్టులకు హాజరయ్యేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తోపాటు ఉపా ధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థులతో ముచ్చటించారు.పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ స్పెషల్ టెస్ట్ లు తమకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని, తమలో ధైర్యాన్ని నింపు తున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు.పాఠశాలలో 10వ తరగతిలో 42 మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు స్పెషల్ టెస్ట్ కి హాజరయ్యారు.ఒక విద్యార్థి అనారోగ్య కారణంతో పరీక్షకు హాజరు కాలేక పోయిందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు, కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న తరగతులను పరిశీలించి తరగతుల నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యా యులు,ఎడ్యుకేషనల్ వర్క్స్ ఇంజనీర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను కర్రతో కట్టి, కత్తితో పొడిచిన భర్త.చికిత్స పొందుతూ మృతి



కేసముద్రం,జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను కర్రతో తలపై కొట్టి, కత్తితో పొడవగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన వాంకుడోత్ రఘు అనే వ్యక్తి తన భార్య సుగుణపై అనుమానం తో తరచూ గొడవలు పడేవాడు. ఈ క్రమంలో జనవరి 25వ తేదీన మధ్యాహ్నం రఘు తన భార్య సుగుణ తో గొడవపడి కర్రతో తలపై కొట్టడంతో పాటు కూరగాయలు కోసుకునే కత్తితో ఆమె కడుపులో పొడవుగా వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి,గూడూరు మండలం, చిన్న ఎల్లపూర్ గ్రామానికి చెందిన కున్సోత్ హాట్యా చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా,మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి త్రివేణి సంగమం నుండి తెచ్చిన గంగతో ప్రత్యక్ష అభిషేకం




కాజీపేట జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య కాజీపేట పట్టణంలో జూబ్లీ మార్కెట్లో గల దక్షిణ ముఖముగా వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి పుష్య మాస బహుళ చతుర్దశి సందర్భంగా ఆలయ అర్చకులు చాగల్లపూడి శ్రీనివాస శర్మ ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజులో జరుగుతున్న మహా కుంభమేళ త్రివేణి సంగమం నుండి ప్రత్యేకంగా తెప్పించిన గంగ తో ఆంజనేయ స్వామి వారికి ప్రత్యక్ష అభిషేకాన్ని నిర్వహించడం జరిగింది. అభిషేకం అనంతరం ఆంజనేయ స్వామి వారికి సింధూర విలేపాము, అలంకరణ, ఆకు పూజ, పడమరల తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జాతీయ బీసీ సంఘం మండల కమిటీల ఎన్నిక.




కురవి జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య):కురవి,సీరోల్ మండల జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు గా అయిలి వీరేందర్. మక్కగోపన్న ల నియామకం జరిగిందని జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ తెలిపారు. మంగళవారం మోదుగులగూడెం గ్రామం, సీరోల్ మండల కేంద్రం లో వారికి ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మురళీదర స్వామి ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ కురవి సీరోల్ మండలాల్లో వెనుకబడిన తరగతుల (బిసి)ల ఐక్యత కొరకు నిరంతరం పాటు పడుతుంటవంటి జాతీయ బీసీ సంఘం కురవి మండలం, సీరోల్ మండల అధ్యక్షులు గా అయిలి వీరేందర్ మక్కా గోపన్న లు, కురవి మండల ప్రధాన కార్యదర్శి గుంటుక యాదగిరి, సీరోల్ మండల ఉపా అధ్యక్షులు గా కాసనబోయిన మల్లయ్య,యూత్ ఉపాధ్యక్షులు గా కుమాయకుంట్ల శివ. ప్రధాన కార్యదర్శి గా బోయిన రంజిత్ గారిని ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో సీరోల్ మాజీ ఎంపీటీసీ మక్కల వెంకన్న పత్తి సహదేవ, కుంట శ్రీకాంత్, అనుబత్తుల శ్రీకాంత్. శ్యామల రాజు, బట్టు శ్రీను, శ్యామల ముత్తయ్య, భూపతి నాగయ్య, మణికంఠ, నవీన్, శివ, గునిగంటి చిన్నవేంకన్న, పదిరా విరస్వామి, నిలరాపు నాగరాజు, బోనాల ఉపేందర్ పాల్గొన్నారు.

# ప్రజారక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం





**గూడూరు సీఐ సూర్యప్రకాష్**

**దుప్పట్లు పంపిణి చేసిన పోలీసులు**

**చలికాలంలో ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు సూచనలు.**

కొత్తగూడ జనవరి 28 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రజారక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని గూడూరు సీఐ సూర్యప్రకాష్,అన్నారు.మంగళవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలల్లో మంత్రి సీతక్క చోరువతో నిరుపేదల కుటుంబాలకు గూడూరు సీఐ సూర్య ప్రకాష్,ఎస్సై కుశ కుమార్ లు దుప్పట్లను ఉచితంగా పంపిణి చేసి మానవత్వాన్నిచాటుకున్నారు.ఈ సందర్భంగ గూడూరు సీఐ సూర్యప్రకాష్,మాట్లాడుతూ...చలికాలంలో ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా వృద్దులు, చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి ముందస్తుగా చలిలో ఎక్కువగా తిరగకుండా నూలు వస్త్రాలు ధరిస్తూ వేడి నీళ్ళను తాగుతూ స్నానానికి కూడా వేడి నీళ్ళతో చేస్తూ జలుబు, దగ్గు, ఆస్తమా వంటి సమస్యలు తలెత్తితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్జ సారయ్య, చల్ల నారాయణ రెడ్డి, రూప్ సింగ్, మొగిలి, రాజేశ్వర్, లావణ్య వెంకన్న, నోముల ప్రశాంత్ యాదవ్, కానిస్టేబుల్ లు భరత్, ప్రశాంత్, కిషోర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాలు అమలు చేయడం పట్ల హర్షం



**నాలుగు పథకాలు అమలు చేయడం పట్ల హర్షం**

**మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి**

**సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం**

కేసముద్రం, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలు చేయడం పట్ల కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి హార్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంగళవారం కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్ ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అనడానికి ఈ నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టాడమేనని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నాలుగు ప్రతిష్మాత్మక పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామనీ,ఏడాదికి ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని పేర్కొన్నారు. భూమి లేని వారిని కూడా ఆదుకోవాలనే నేపథ్యంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తీసుకు వచ్చామని పేర్కొన్నారు. కూలీ పని చేసే పేదలకు ఆ పథకం కింద రూ.12 వేలు ఇవ్వనున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, సీనియర్ నాయకులు కదిర సురేందర్, బండారు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్ మండల,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సొసైటీ వద్దు గవర్నమెంట్ ముద్దు




వరంగల్ ప్రతినిధి జనవరి28 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ లో ఉన్న హాస్పిటల్స్ మరియు డిస్పెన్సరీస్ ను సొసైటీ చేయవద్దు అని ఈఎస్ఐ డిస్పెన్సరీ గిర్మాజీపేట, వరంగల్ ఉద్యోగులు నిరసన చేశారు. మంగళవారం నిరసన చేపట్టిన ఉద్యోగులు మాట్లాడుతూ హాస్పిటల్ లో ఉద్యోగం చేసే ఉద్యోగులకు సంబంధించిన ఈఎస్ఐ లను సోసైటి లకు అప్పగించవద్దని అన్నారు.దాని వలన నష్టం జరుగుతుంది అని అన్నారు.మాకు గవర్నమెంటు ద్వారా నే ఈఎస్ఐ ని కొనసాగించాలని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో డా.సత్యం సివిల్ అసిస్టెంట్ సర్జన్, కె స్వర్ణలత,పి శశాంక్ కుమార్,కె కళావతి, మంజుల ,సృజన ,సుదర్శన్, సారంగపాణి,ఉదయ్, రఫీ, సబిత,దీపిక,రుక్సానా, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల డప్పు చప్పుళ్లతో మారుమోగిన కాజీపేట కూడళ్ళు



కాజీపేట జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య మాదిగ మహా జనుల వేదిక ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7వ తేదీన చలో హైదరాబాద్ లక్ష డబ్బులు 1000 గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 200 మంది మాదిగలు డప్పుచప్పులతో మహిళల కోలాటాలతో కాజీపేట చౌరస్తా లో మారుమోగించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ మహా జనుల వేదిక కన్వీనర్ గబట శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగల జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి ఏడవ తారీఖున 1, డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డప్పు దరువు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాజీపేట పట్టణం లోని మాదిగలందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ముందు రిజర్వేషన్ అమలు చేస్తానని నిండు సభలో ప్రకటించిన నాటినుండి కాలయాపన చేస్తూన్నాడని, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు ఎమ్.ఆర్.పి.ఎస్ నాయుడు మంద కుమార్ మాదిగ,బండారి సురేందర్ మాదిగ, కజిపేట మాదిగ మహాజన వేదిక నాయకులు బొల్లే కుమార్, గొర్రె గోపాల్, పసునూరి మనోహర్, సందెల విజయ్ కుమార్, కోటిలింగం, గాదేపాక రమేష్, బొక్క స్వామి, ఇమ్మడి బాబు (రాజు), సిరిపాక కుమార్, గొబ్బెట ఎల్లేష్, రామగిరి శ్రీనివాస్, కజిపేట, బాబుకాంప్, సోమిడి, విష్ణుపురి, తిలక్ నగర్, ఏ.ఆర్.ఆర్ నగర్, అంబేద్కర్ నగర్,బాపూజినగర్, బుడిదిగడ్డ, భవానినగర్, కాలనిలలోని మాదిగలు ఫిబ్రవరి 07న జరుగనున్న మంద కృష్ణ మాదిగ చేపసుతున్న చలో హైదరాబాద్ లక్ష డప్పులువెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కన్వీనర్ గొబ్బెట శ్రీనివాస్ మాదిగల ను కోరారు.

## 29న హనుమకొండలో సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాలు

### ఏర్పాట్లు పరిశీలించిన సిపిఐ నాయకులు



హనుమకొండ టౌన్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య, సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండలో వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. మంగళవారం హనుమకొండలో వార్షికోత్సవ సభ ఏర్పాట్లను ఆయన సిపిఐ జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ 29న బుధవారం ఉదయం 11:30 గంటలకు ఏకశిలా పార్కు నుండి ప్రదర్శన ప్రారంభం అవుతుందని, అనంతరం కాకతీయ హరిత హొటల్ లో వార్షికోత్సవ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభా పక్ష నాయకులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు ఈ వార్షికోత్సవ సభ, ప్రదర్శనకు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్,రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, నిమ్మల మనోహర్, ఎదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, కామెర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదవడం పేద విద్యార్థులకు వరం.

### మానుకోట రూరల్ సీఐ సర్వయ్య.

### పోలీసుల ఆధ్వర్యంలోవిద్యార్థులకు కెరీర్ గైడెన్స్



కేసముద్రం, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ పాఠశాలలో చదవడం పేద విద్యార్థులకు వరం లాంటిదని మహబూ బాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. మంగళవారం కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో కెరీర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూరల్ సిఐ సర్వయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం పేద విద్యార్థులకు వరం లాంటిదని ఇలాంటి ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని,ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులకు చదువు కోవడం కోసం అనేక మార్గాలు ఉన్నాయని, విద్యార్థులు ఎవరైతే అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నారో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, విద్యార్థులు వారి జీవితాలను బంగారు మయం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజు, ప్రోహిభిషనరీ అధికారి కోటేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు,గంగుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.